నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
04.

## గ్రాండ్ కాన్యన్ బ్రిడ్జి

ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన చైనాలో హువాజియాంగ్ గ్రాండ్ కాన్యన్ బ్రిడ్జిని నిర్మించినట్లు అక్కడి అధికారులు ఏప్రిల్ 12న వెల్లడించారు. దీన్ని జూన్‌లో ప్రారంభించనున్నారు. గుయ్‌ఝౌలోని బీపన్ నదిపై 2050 అడుగుల ఎత్తులో ఈ వంతెనను నిర్మించారు. రెండు మైళ్ల పొడవైన ఈ వంతెన ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్లు ఎత్తుగా ఉంటుంది. 2022లో ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణం మూడేండ్లలో పూర్తయ్యింది. దీనికి 216 మిలియన్ పౌండ్లు (సుమారు రూ. 2427 కోట్లు) ఖర్చయ్యింది. దాదాపు 22 వేల మెట్రిక్ టన్నుల ఉక్కును వినియోగించారు. హువాజియాంగ్ లోయ చుట్టూ తిరిగి రావడానికి గంట పట్టేది, ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఆ ప్రయాణం నిమిషంలోనే పూర్తవుతుంది.

# భూగర్భ జలాల సంరక్షణలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం?

1. బంగాళాఖాతంలో తుపానులు సాధారణంగా ఏ దిశలో పయనిస్తాయి?
   1) పడమర, వాయవ్యం లేదా ఉత్తరం
   2) పడమర, వాయవ్యం లేదా దక్షిణం
   3) వాయవ్యం, ఉత్తరం లేదా ఆగ్నేయం
   4) వాయవ్యం, నైరుతి లేదా ఉత్తరం
2. దేశంలో రుతుపవనాలు తిరోగమించేది?
   1) సెప్టెంబర్ మధ్య కాలం 2) నవంబర్ మధ్య కాలం
   3) అక్టోబర్ మధ్య కాలం 4) జనవరి మధ్య కాలం
3. దేశంలో ఎక్కువగా విస్తరించిన నేలలు?
   1) నల్లరేగడి నేలలు 2) ఎర్ర నేలలు
   3) ఒండ్రు నేలలు 4) లాటరైట్ నేలలు
4. పసుపు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం?
   1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్
   3) తమిళనాడు 4) తెలంగాణ
5. దేశంలో ఏ పంటపై హరిత విప్లవం తన ప్రభావాన్ని చూపలేదు?
   1) మొక్కజొన్న 2) గోధుమ
   3) వరి 4) పప్పుదినుసులు
6. కేంద్ర మామిడి పరిశోధన సంస్థ ఉన్న పట్టణం ఏది?
   1) లక్నో 2) కాన్పూర్
   3) మైసూర్ 4) డెహ్రాడూన్
7. కింది వాటిని జతపర్చండి?
   1. మాంచెస్టర్ ఆఫ్ ఇండియా — ఎ. కాన్పూర్
   2. మాంచెస్టర్ ఆఫ్ నార్త్ ఇండియా — బి. అహ్మదాబాద్
   3. మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా — సి. కోయంబత్తూర్
   1) 1-ఎ, 2-బి, 3-సి 2) 1-సి, 2-బి, 3-ఎ
   3) 1-బి, 2-ఎ, 3-సి 4) 1-బి, 2-సి, 3-ఎ
8. దేశంలో అతిపెద్ద ఇనుము, ఉక్కు కర్మాగారం ఏది?
   1) భిలాయ్ 2) రూర్కెలా
   3) బొకారో 4) దుర్గాపూర్
9. పశ్చిమ బెంగాల్‌లోని రూప్ నారాయణపూర్‌లో దేన్ని నెలకొల్పారు?
   1) భారత్ అల్యూమినియం కర్మాగారం
   2) హిందుస్థాన్ కాపర్ కర్మాగారం
   3) భారత్ టెలిఫోన్ కర్మాగారం
   4) హిందుస్థాన్ కేబుల్ కర్మాగారం
10. దేశంలో ఉష్ణమండల సతతహరిత అరణ్యాలు ఎక్కడ ఉన్నాయి?
   1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్
   3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా
11. జతపర్చండి?
   1. చికారి దేవి — ఎ. హిమాచల్ ప్రదేశ్
   2. సలీం అలీ — బి. జమ్ముకశ్మీర్
   3. చంద్రప్రభ — సి. ఉత్తరాంచల్
   4. గంగోత్రి — డి. ఉత్తరప్రదేశ్
   1) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
   2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   3) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
   4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
12. అత్యధిక పొడవైన తీర రేఖను కలిగిన రాష్ట్రం ఏది?
   1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
   3) గుజరాత్ 4) పశ్చిమ బెంగాల్
13. తీర రేఖ పొడవు అత్యధికంగా పెరిగిన రాష్ట్రాన్ని గుర్తించండి?
   1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్
   3) పశ్చిమ బెంగాల్ 4) ఒడిశా
14. అతి తక్కువ తీరాన్ని కలిగిన రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం ఏది?
   1) గోవా 2) పుదుచ్చేరి
   3) లక్షదీవులు 4) కర్ణాటక
15. దేశంలో ఎక్కువ పొడవైన తీర రేఖను కలిగిన రాష్ట్రాలను వరుస క్రమంలో అమర్చండి?
   ఎ. ఆంధ్రప్రదేశ్ బి. గుజరాత్ సి. తమిళనాడు
   1) ఎ, బి సి 2) బి, సి, ఎ
   3) సి, బి, ఎ 4) ఎ, సి, బి
16. కింది వాటిని పరిశీలించండి?
   ప్రతిపాదన (ఎ): హిందూ మహాసముద్రంలో భారతదేశ ప్రాదేశిక జలాలు 12 నాటికల్ మైళ్ల దూరం వరకు విస్తరించి ఉన్నాయి
   కారణం (ఆర్): భారతదేశ ప్రాదేశిక జలాల్లోకి ఇతర దేశ నౌకలు ముందస్తు అనుమతి లేకుండా ప్రవేశించవచ్చు
   1) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ
   2) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఎ నిజమైనది, ఆర్ కాదు
   4) ఆర్ నిజమైనది, ఎ కాదు
17. 'వాందూర్' బయోస్పియర్ ఏ దీవుల్లో ఉంది?
   1) అండమాన్ నికోబార్ 2) లక్షదీవులు
   3) కవరత్తి 4) అలియాబాద్
18. మిజోరం రాష్ట్రంలో ఎత్తయిన శిఖరం బ్లూ మౌంటేన్ శిఖరం లేదా పవాంగ్ పుయి శిఖరం ఏ కొండల్లో ఉంది?
   1) బెరైల్ కొండలు
   2) పాట్‌కాయ్ కొండలు
   3) లూషాయి కొండలు 4) అరకాన్ యోమా కొండలు
19. పన్నా వజ్రపు గనులకు ప్రసిద్ధి చెందిన పీఠభూమి ఏది?
   1) బుందేల్‌ఖండ్ పీఠభూమి
   2) బఘేల్‌ఖండ్ పీఠభూమి
   3) చోటా నాగపూర్ పీఠభూమి
   4) మేవార్ పీఠభూమి
20. భూ విజ్ఞాన పరంగా షిల్లాంగ్ పీఠభూమి ఏ నైసర్గిక విభాగంలో భాగం?
   1) హిమాలయాలు 2) ద్వీపకల్ప పీఠభూమి
   3) తీర మైదానాలు 4) బృహత్ మైదానాలు
21. కింది వాటిలో సరికానిది?
   1) టెరాయ్- బృహత్ మైదానంలో చిత్తడి నేలలు
   2) బాబర్- శివాలిక్ శ్రేణుల పాదాల వెంట ఉన్న గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర ప్రాంతం
   3) ఖాదర్- కొత్త ఒండ్రు మట్టి నేలలు
   4) భంగర్- కొత్త ఒండ్రు మట్టి నేలలు
22. పశ్చిమ కనుమల్లో అతిపెద్ద విరామం?
   1) బోర్‌ఘాట్ 2) థాల్‌ఘాట్
   3) షన్కోట్ 4) పాల్‌ఘాట్
23. తిరోగమన నైరుతి రుతుపవనాల ప్రభావానికి లోను కాని రాష్ట్రం?
   1) తమిళనాడు 2) ఒడిశా
   3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్
24. దుర్భిక్ష ప్రాంతాల్లో వర్షపాత విచలనం ఎంత వరకు ఉంటుంది?
   1) 20-25 శాతం 2) 30 శాతం కంటే ఎక్కువ
   3) 15 శాతం కంటే తక్కువ 4) 15-20 శాతం
25. హేలీ సిద్ధాంతం ప్రకారం నైరుతి రుతపవనాలు ఏ స్థానిక పవనాల కోవకు చెందుతాయి?
   1) భూ పవనాలు 2) పర్వత పవనాలు
   3) లోయ పవనాలు 4) సముద్ర పవనాలు
26. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ గుండా ప్రవహిస్తున్న నదిని గుర్తించండి?
   1) రామ్ గంగ 2) ఘాగ్రా
   3) గండక్ 4) కోసి



27. బెట్వా నదికి సంబంధించి సరి కానిది గుర్తించండి?
   ఎ. దీన్ని 'నేత్రావతి' అని అంటారు
   బి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ గుండా ప్రవహిస్తుంది
   సి. ఇది యమునా నదిలో కలుస్తుంది
   1) ఎ, బి 2) బి, సి 3) అన్నీ సరైనవే 4) ఏదీకాదు
28. బ్లాక్ ఫారెస్ట్, వాస్‌జెస్ పర్వతాల మధ్య ప్రవహిస్తున్న నది?
   1) రైన్ నది 2) డాన్యూబ్
   3) విస్తులా నది 4) ఓల్గా నది
29. బైకాల్ సరస్సులో జన్మించే నది ఏది?
   1) లీనా 2) యెనిసె 3) ఓబ్ 4) అమూర్
30. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) ప్రాజెక్టుకు సంబంధించి సరైనవి?
   ఎ. పశ్చిమ బెంగాల్‌లో వరదల నియంత్రణ
   బి. యూఎస్ఏలోని టెన్నిస్ వ్యాలీ ప్రాజెక్ట్ నమూనాను పోలి ఉంది
   సి. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ప్రయోజనాన్ని పొందుతున్నాయి
   1) ఎ, సి 2) బి, సి
   3) అన్నీ సరైనవే 4) ఏదీకాదు
31. సాల్ అరణ్యాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
   1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
   3) కర్ణాటక 4) బీహార్
32. ప్రపంచ అటవీ విస్తీర్ణంలో భారతదేశ అటవీ విస్తీర్ణం ఎంత శాతం?
   1) 3.5 2) 3.8 3) 1.8 4) 2.8
33. నేలపట్టు పక్షి సంరక్షణ కేంద్రం ఏ సరస్సు ఒడ్డున ఉంది?
   1) కొల్లేరు 2) సాంబార్
   3) చిలికా 4) పులికాట్
34. పులి రాష్ట్రంగా దేన్ని పిలుస్తారు?
   1) గుజరాత్ 2) మధ్యప్రదేశ్
   3) బీహార్ 4) కర్ణాటక
35. ఒండ్రు నేల లక్షణం కానిది ఏది?
   1) అధిక నత్రజని శాతం
   2) హ్యూమస్ తక్కువగా ఉండటం
   3) అధిక సారవంతమైనది
   4) దున్నడానికి తేలికైనది
36. దేశంలో ఏ ప్రాంతంలో మొట్టమొదట తేయాకును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తారు?
   1) సిక్కింలోని చుంబి లోయ ప్రాంతం
   2) పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ ప్రాంతం
   3) అసోంలోని సుర్మా నదీ లోయ ప్రాంతం
   4) హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రా లోయ ప్రాంతం
37. జనుము కాండాలను నానబెట్టి దాని నుంచి నారను తీయడాన్ని ఏమంటారు?
   1) ఒడింగ్ 2) బీకింగ్ 3) రాటింగ్ 4) పైవన్నీ
38. కింది వాటిలో సంప్రదాయ ఇంధన వనరు కానిదేది?
   1) బొగ్గు 2) సౌరశక్తి
   3) ముడి చమురు 4) సహజ వాయువు
39. దేశంలో నూలు వస్త్ర పరిశ్రమ ముంబయి నుంచి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోవడానికి గల కారణాలు?
   ఎ. కార్మికుల వేతనాలు పెరగడం
   బి. ముంబయి పరిసరాల్లో భూమి విలువలు పెరగడం
   సి. వస్త్రాల ఉత్పత్తి వ్యయం పెరగడం
   డి. ప్రజల అభిరుచుల్లో వచ్చిన మార్పు
   1) ఎ, బి 2) బి, సి 3) ఎ, డి 4) ఎ, బి, సి
40. దేశంలో భూగర్భ జలాల సంరక్షణలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి?
   1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
   3) తెలంగాణ 4) తమిళనాడు
41. దేశంలో మొట్టమొదటి రైల్వే మండలం 'దక్షిణ రైల్వే మండలం'. దీన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1951, ఏప్రిల్ 14 2) 1951, నవంబర్ 5
   3) 1952, ఏప్రిల్ 14 4) 1955, ఆగస్ట్ 1
42. జాతీయ జలమార్గంలో గుర్తించిన చంపాకార కాలువ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) పశ్చిమ బెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) కేరళ
43. ప్రస్తుతం లక్షదీవుల తీర రేఖ పొడవు ఎంత?
   1) 144.8 కి.మీ. 2) 600.15 కి.మీ.
   3) 721.01 కి.మీ. 4) ఏదీకాదు
44. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత తీర రేఖ పొడవు ఎంత?
   1) 1068.69 కి.మీ. 2) 1053.07 కి.మీ.
   3) 2340.62 కి.మీ. 4) 721.01 కి.మీ.
45. భారతదేశ తీర రేఖ 11,098.81 కి.మీ. పైన ఉన్న జిల్లాల సంఖ్య?
   1) 75 2) 74 3) 73 4) 72
46. జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు (జమ్మూ కశ్మీర్, లడఖ్)గా ఎప్పుడు విభజించారు?
   1) 2019, అక్టోబర్ 31 2) 2020, అక్టోబర్ 31
   3) 2019, జనవరి 26 4) 2020, జనవరి 26
47. భారత భూ సరిహద్దు ప్రాంతంలో నివసిస్తున్న జనాభా (2011 ప్రకారం) ఎంత?
   1) 16 శాతం 2) 12 శాతం
   3) 15 శాతం 4) 14 శాతం
48. ప్రపంచంలో అతిపెద్ద భూ పరివేష్టిత దేశం ఏది?
   1) కజకిస్థాన్ 2) మంగోలియా
   3) ఈజిప్ట్ 4) ఏదీకాదు
49. ఏ రాష్ట్రం అత్యధిక పొడవైన భూ సరిహద్దును కలిగి ఉంది?
   1) రాజస్థాన్ 2) ఉత్తరప్రదేశ్
   3) పశ్చిమ బెంగాల్ 4) అసోం
50. భారత్‌తో అత్యధిక భూ సరిహద్దును కలిగిన దేశం ఏది?
   1) చైనా 2) బంగ్లాదేశ్
   3) పాకిస్థాన్ 4) నేపాల్
51. కేంద్ర హోం శాఖ 2025, డిసెంబర్ 11న విడుదల చేసిన తీర రేఖ పొడవు ఎంత?
   1) 7516.6 కి.మీ. 2) 10,098.81 కి.మీ.
   3) 6516.6 కి.మీ. 4) 11,098.81 కి.మీ.

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-3, | 4-4, | 5-4, |
| 6-1, | 7-3, | 8-3, | 9-4, | 10-1, |
| 11-1, | 12-3, | 13-3, | 14-2, | 15-2, |
| 16-3, | 17-1, | 18-3, | 19-2, | 20-2, |
| 21-4, | 22-4, | 23-3, | 24-2, | 25-4, |
| 26-1, | 27-3, | 28-1, | 29-1, | 30-3, |
| 31-1, | 32-3, | 33-4, | 34-2, | 35-1, |
| 36-2, | 37-3, | 38-2, | 39-4, | 40-3, |
| 41-1, | 42-4, | 43-1, | 44-2, | 45-3, |
| 46-1, | 47-3, | 48-1, | 49-3, | 50-2, |
| 51-4. | | | | |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068

